RNI-TELTEL/2017/72695

12 అక్టోబర్ 2023

# శుభ తెలంగాణ

గురువారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :219

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

# సారొస్తారొస్తారు!

## కేసీఆర్ పైనే గులాబీ అభ్యర్థుల ఆశలు

సీఎంకు మూడు వారాలుగా వైరల్ ఫీవర్

టికెట్ల ప్రకటన తర్వాత కనిపించని గులాబీ బాస్

బీఆర్ఎస్ అభ్యర్థులకు నిరసనలు, నిలదీతలు

దళితబంధుపై గ్రామాల్లో రాజుకున్న అగ్గి

స్థానికంగా ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీలపైనా నిలదీస్తున్న జనం

కేసీఆర్ ఒక్క సభ పెడితే సీన్ మారుతుందని పార్టీ నేతల భరోసా



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** గులాబీ సైన్యం సీఎం కేసీఆర్ నే నమ్ముకుంది. ఒక్కసారి ఆ యన బయటికి వస్తే సీన్ మారిపోతుందనే ధీమాను వ్యక్తం చేస్తోంది. పల్లెల్లో ప్రచారా నికి వెళ్తున్న అభ్యర్థులకు అడుగడుగునా ఆటంకాలే ఎదురవుతున్నాయి. స్థానిక హామీలను అమలు చేయలేదంటూ నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. దళితబంధు పథకం లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు జరిగాయని నిలదీస్తున్నారు. ఇవాళ మంత్రి జగదీశ్‌రెడ్డి ఇలాకాలో దీనిపై ఆందోళనలు జరిగాయి. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) మండలం నెమ్మికల్ గ్రామంలో దళితులు సర్పంచ్ ఇంటికి తాళం వేసి నిరసన తెలిపారు. మంత్రి జగదీశ్ రెడ్డి చిత్రపటాన్ని తొక్కుతూ నిరసన తెలుపడం గమనార్హం. ధర్మపురి సెగ్మెంట్ పరిధిలోని నేరెళ్ల, దమ్మన్నపేట, రామయ్యపల్లె, జగదేవ్ పేట గ్రామాల్లో అనర్హులకు దళిత బంధు కేటాయించారని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్యాలయాలను ముట్టడించారు. నిర్మల్ జిల్లా ముథోల్ లోనూ దళితబంధు సెగలు రగులుతున్నాయి. బాసర మండలం కిర్గుల్? (కే) గ్రామంలో ఎమ్మెల్యే విఠల్?రెడ్డిని దళితులు నిలదీయగా స్థానిక సర్పంచ్ వారిపై దాడి చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇదే సెగ్మెంట్లో పల్సి మండలాన్ని కొత్తగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఇదిలా ఉండగా చేర్యాల రెవెన్యూ డివిజన్ కోసం డిమాండ్ చేస్తున్న స్థానికులు ఇవాళ అక్కడికి వెళ్లిన బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డిని అడ్డుకున్నారు. గోబ్యాక్ అంటూ నినదించారు. పట్టణం నుంచి తరిమేశారు. చాలా సెగ్మెంట్లలో ప్రజా వ్యతిరేకత తీవ్రంగా ఉన్నది. హుజూర్ నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డినీ పాలకీడు మండలం బొత్తలపాలెం గ్రామంలో దళితులు అడ్డుకొన్నారు. అనర్హులకే ఇస్తున్నారంటూ నిలదీశారు. హుజూరాబాద్ కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేయాలనే డిమాండ్ సైతం తెరమీదకు వచ్చింది. ఇందుకోసం ఆందోళనలు మొదలయ్యాయి. ఎప్పటిలాగే బతుకమ్మ చీరలు నాసిరకంగా ఉన్నాయంటూ పలుచోట్ల మహిళలు ఆందోళనలు చేస్తున్నారు. పంపిణీకి వచ్చిన లీడర్లను నిలదీస్తున్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ ను ఐనవోలు మండలం కొండపర్తిలో స్థానికులు అడ్డుకున్నారు. గ్రామాభివృద్ధిని పట్టించుకోని ఎమ్మెల్యేకు ఎన్నికలప్పుడే గుర్తొస్తామా? అంటూ నిలదీశారు. ఇలా పదుల సంఖ్యలో ఎమ్మెల్యేలు రకరకాల నిరసనలను ఎదుర్కొంటున్నారు. మంత్రులు కేటీఆర్, హరీశ్? రావు విస్తృతంగా

వివరాలు 2లో..

## ఈ కుట్ర రాజకీయాలతో నావల్ల కాదు.. పుదుచ్చేరి ఏకైక మహిళా మంత్రి రాజీనామా

- 40 సంవత్సరాల తర్వాత పుదుచ్చేరికి ఏకైక మహిళా మంత్రిగా ప్రియాంగ రికార్డు
- రాజకీయాలు డబ్బుమయంగా మారిపోయాయని ఆవేదన
- కులతత్వం, లింగ వివక్ష రాజకీయాల్లో సర్వసాధారణంగా మారాయని ఆరోపణ

వివరాలు 2లో..



## తెలంగాణ ఎన్నికల బరిలో షర్మిల, విజయమ్మ.. రెండు స్థానాల నుంచి షర్మిల పోటీ?

పాలేరు, మిర్యాలగూడ నుంచి షర్మిల పోటీ చేసే అవకాశం

సికింద్రాబాద్ నుంచి విజయమ్మ బరిలోకి దిగే అవకాశం

ఇప్పటికే పలువురు అభ్యర్థులను ఖరారు చేసిన పార్టీ అధ్యక్షురాలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): కాంగ్రెస్‌తో పొత్తు కుదంకపోవడంతో తెలంగాణలో బలం ఉన్న నియోజకవర్గాల్లో ఒంటరిగా పోటీ చేయాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల భావిస్తున్నట్లుగా వార్తలు వచ్చాయి. ఇందులో భాగంగా షర్మిల స్వయంగా రెండు నియోజకవర్గాల్లో బరిలోకి దిగాలని యోచిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఆమె పాలేరు, మిర్యాలగూడ నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారని తెలుస్తోంది. అలాగే తల్లి వైఎస్ విజయమ్మ కూడా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయవచ్చునని వార్తలు వస్తున్నాయి. ఆమె సికింద్రాబాద్ నియోజక వర్గం నుంచి పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ప్రస్తుతం నియోజక వర్గాలవారీగా పలువురు అభ్యర్థుల

వివరాలు 2లో..

## పఠాన్‌కోట్ దాడి సూత్రధారి, భారత్ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది షాహిద్ హతం!

- 2 జనవరి 2016లో పఠాన్‌కోట్‌లో ఉగ్రదాడి
- సియోల్‌కోట్ నుంచి నలుగురు ఉగ్రవాదుల్ని పంపిన షాహిద్
- గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో హతం

వివరాలు 2లో..



## తల్లిదండ్రుల ఉసురు ఊరికే పోదు.. కేటీఆర్‌కు రేవంత్ రెడ్డి శాపం..



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** అమెరికాలో ఉన్న తన కొడుకు హిమాన్షును మిస్సవుతున్నానంటూ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నీ కొడుకు గుర్తుకు వచ్చి గుండె బరువెక్కుతుందా కేటీఆర్..కొన్ని రోజులకే తల్లడిల్లి పోతున్నావ్..మరి లక్షలాది మంది నిరుద్యోగుల తల్లిదండ్రుల ఆవేదన నీలా కాదా..? అని ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు.

**రేవంత్ రెడ్డి ఏమన్నారంటే..**

దూరంగా ఉన్న బిడ్డ గుర్తుకొచ్చి

వివరాలు 2లో..





## ఈసీ కీలక నిర్ణయం.. రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీ మార్పు

- నవంబర్ 23న పెళ్లిళ్లు, శుభకార్యాలు: రాజస్థాన్‌లో ఏకంగా పోలింగ్ తేదీని మార్చిన ఈసీ
- రాజస్థాన్ ఎన్నికల షెడ్యూల్‌లో స్వల్ప మార్పు
- 23న దేవ్ ఉతానీ ఏకాదశి కారణంగా ఓటింగ్ శాతం తగ్గుతుందన్న పార్టీలు
- పోలింగ్ తేదీని 25కు మార్చిన కేంద్ర ఎన్నికల సంఘం

వివరాలు 2లో..

హైదరాబాద్(శుభ తెలంగాణ): రాజస్థాన్ ఎన్నికల షెడ్యూల్‌లో స్వల్ప మార్పు జరిగింది. కేంద్ర ఎన్నికల సంఘం పోలింగ్ తేదీని మార్చింది. షెడ్యూల్ ప్రకారం రాజస్థాన్‌లోని 200 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 23న పోలింగ్ జరగాల్సి ఉంది. అయితే ఆ రోజున దేవ్ ఉతానీ ఏకాదశి కారణంగా బీజేపీ,

# మునుపటి గాజా ఇక అసాధ్యం

ప్రకటించిన ఇజ్రాయెల్ రక్షణ మంత్రి గల్లంట్

హమాస్ లక్ష్యాలపై పూర్తి స్థాయిలో దాడులకు ప్రణాళిక

ఐదో రోజుకు చేరుకున్న యుద్ధం.. 2,000కు పైగా మృతి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** హమాస్ లక్ష్యాలపై పూర్తి స్థాయిలో దాడులు చేయనున్నట్టు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్ గల్లంట్ ప్రకటించారు. గాజా సరిహద్దుల్లో అదనపు బలగాలను మోహరించనున్నట్టు చెప్పారు. నిర్బంధంలో ఉన్న అందిరినీ విడిచిపెట్టినట్టు చెప్పారు. హమాస్ నియంత్రణలోని ప్రాంతాలను తమ స్వాధీనంలోకి తీసుకున్నట్టు

వివరాలు 2లో..

## సీఎం అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న తీన్మార్ మల్లన్న..

### ఏ పార్టీ నుంచి అంటే..!

- బీజేపీలో చేరి బయటకు వచ్చిన తీన్మార్ మల్లన్న
- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరపున పోటీ చేయనున్నట్టు సమాచారం
- మేడ్చల్ నుంచి బరిలోకి దిగే అవకాశం

వివరాలు 2లో..



## యువత కోసం నరేంద్రమోదీ ప్రభుత్వం సరికొత్త పథకం



యువతకు నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు కొత్త పథకం

మేరా యువ భారత్/మై భారత్ పేరుతో స్వయంప్రతిపత్తి కలిగిన వేదిక

అక్టోబర్ 31న కార్యక్రమం ప్రారంభం

వివరాలు 2లో..

# సారొస్తారొస్తారు!

## కేసీఆర్ పైనే గులాబీ అభ్యర్థుల ఆశలు

- మొదటి పేజీ తరువాయి
పర్యటిస్తూ కాంగ్రెస్, బీజేపీలపై విమర్శలు చేస్తున్నారు. ఇటీవల బడి పిల్లలలకు అల్పాహార పథకాన్ని కేటీఆర్ ప్రారంభించారు. కొత్త హామీల జోలికి వెళ్లకపోవడం, మ్యానిఫెస్టో అంశాలను ప్రస్తావించకపోవడం గమనార్హం.

**పులి ఎంట్రీ ఇస్తే సీన్ మారుతుందా..?**

' త్వరలో పులి వస్తది.. సీన్ మారిపోతుంది' అంటూ మంత్రి కేటీఆర్ చేసిన కామెంట్స్ ఇప్పుడు గులాబీ శ్రేణుల్లో హాట్ టాపిక్ గా మారాయి. దాదాపు మూడు వారాలుగా జ్వరంతో బాధపడుతున్న కేసీర్ ఇటీవలే కోలుకున్నారు. ఛాతీలో ఇన్ ఫెక్షన్ కారణంగా ఆయన బయటికి రావడం లేదని తెలుస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన విమర్శలపైనా కేసీఆర్ స్పందించలేదు. అంతలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. షెడ్యూల్ కు ముందు ఏదైనా అబ్బుర పర్చే పథకం అనౌన్స్ చేస్తారని భావించిన గులాబీ లీడర్ల ఆశలపై నీళ్లు చల్లినట్లయింది.

ఈ నెల 15న బీఫారాలు పంపిణీ చేయనున్న సీఎం కేసీఆర్.. ఆ రోజే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుడతారు. ఆ సభలో ప్రధాని మోదీ చేసిన ఆరోపణలకు కౌంటర్ ఇస్తారని బీఆర్ఎస్ వర్గాలు ఆశిస్తున్నాయి. నిరసనలు, నిలదీతలకు చెక్ పెట్టేందుకు తమ బాస్ వద్ద భారీ వ్యూహమే ఉందన్న చర్చను కారు పార్టీ నేతలు చెబుతున్నారు. ఆయనొస్తే అంతా సెట్ రైట్ అయిపోతుందన్న ధీమాతో ఉన్నారు.

## ఈ కుట్ర రాజకీయాలతో నావల్ల కాదు..

## పుదుచ్చేరి ఏకైక మహిళా మంత్రి రాజీనామా

రాజకీయాలు కుట్రలతో నిండిపోయాయని, డబ్బుమయంగా మారిపోయాయని ఆరోపిస్తూ పుదుచ్చేరి ఏకైక మహిళా మంత్రి ఎస్ చందిర ప్రియాంగ తన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రంలో ఏఐఎన్ఆర్సీ–బీజేపీ కూటమి అధికారంలో ఉంది. రాజకీయాల్లో కులతత్వం పెరిగిపోయిందని, లింగ వివక్ష సర్వసాధారణంగా మారిపోయిందని ఆమె ఆరోపించారు. ఆమె రాజీనామాపై స్పందించేందుకు ముఖ్యమంత్రి ఎన్ రంగస్వామి నిరాకరించారు. ప్రియాంగ రాజీనామాపై అడిగేందుకు ఆయన చాంబర్‌కు వెళ్లిన మీడియా ప్రతినిధులపై రంగస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఆహ్వానించకుండా ఎందుకు వచ్చారని వారిపై కస్సుమన్నారు. నెడుంకాడు నుంచి ఏఐఎన్ఆర్సీ టికెట్‌పై ఎమ్మెల్యే అయిన ప్రియాంగ 2021లో రవాణా మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఫలితంగా 40 సంవత్సరాల తర్వాత ఈ కేంద్రపాలిత ప్రాంతానికి మంత్రి అయిన తొలి మహిళగా రికార్డులకెక్కారు. కాగా, ప్రియాంగ తన రాజీనామా లేఖను తన కార్యదర్శి ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయంలో అందజేశారు. నియోజకవర్గ ప్రజల్లో తనపై ఉన్న ఆదరణను చూసి రాజకీయాల్లోకి వచ్చానని ఆ లేఖలో పేర్కొన్న ప్రియాంగ.. కుట్ర రాజకీయాలను అధిగమించడం అంత సులభం కాదని తర్వాత అర్థమైందని పేర్కొన్నారు. ధనబలం అనే పెద్ద రాక్షసితో తాను పోరాడలేనని వ్యాఖ్యానించారు. అంతేకాదు, కులతత్వం, లింగ వివక్షకు లోనయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు.

## తల్లిదండ్రుల ఉసురు ఊరికే పోదు.. కేటీఆర్‌కు రేవంత్ రెడ్డి శాపం..

- మొదటి పేజీ తరువాయి
గుండె బరువెక్కుతోందా కేటీఆర్..కొడుకుతో కొద్ది రోజుల ఎడబాటుకే ప్రాణం తల్లడిల్లిపోతోంది కదా..
ఉద్యోగం కోసం ఏండ్ల తరబడి ఇంటి మొఖం చూడని.., లక్షలాది మంది నిరుద్యోగుల తల్లిదండ్రుల ఆవేదన నీలా కాదనుకున్నావా? సర్కారు హాస్టళ్లలో మీరు పెట్టే తిండి తినలేక ఏడుస్తున్నారని తెలిసి అమ్మా నాన్నలు పడే ఆవేదన నీలా కాదనుకున్నావా? కొడుకు తిరిగిరాక, పదేళ్లుగా ఏ సాయానికి నోచుకోక కుమిలి కుమిలి ఏడుస్తున్న అమరవీరుడి కుటుంబ యాతన నీలా కాదనుకున్నావా? మీ గ్లోబరీనా కంపెనీ ఉసురు తీసిన 30 మంది ఇంటర్ విద్యార్థుల కన్నపేగుల ఆక్రందన.. నీలా కాదనుకున్నావా?తిండిపెట్టక చిన్నారులని ఏడిపించి, ఫీజు బకాయిలివ్వక యువతని గోసపెట్టి, ఉద్యోగాలివ్వక నిరుద్యోగులని వంచించిన మీ సర్కారుకు తల్లిదండ్రుల శాపం తగిలి తీరుతుంది..అంటూ రేవంత్ రెడ్డి విమర్శించారు.

## రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సంఘము నుండి మూకుమ్మడిగా 40 మంది రాజీనామా చేసారనే వార్త అవాస్తవం అని... ఆ సంఘం సూర్యాపేట జిల్లా క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు ఎస్పి వెంకటప్పయ్య...



మునగాల లో రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండలంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఈ కమిటీలో తమ వ్యక్తులకు పదవి దక్కని కొందరు కుట్రపన్ని అవస్తావ ప్రచారం చేస్తున్నారన్నారు. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సరికొండ నాగరాజు, మునగాల మండల మాజీ అధ్యక్షులు లేళ్ల లింగయ్య, ఈసీ సభ్యులు వెలది వెంకటప్ప చారి సంఘ వ్యతిరేక విషయాలలో పాల్గొంటున్నారని రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సంఘము నుండి సస్పెండ్ చేయడం జరిగిందన్నా రు.కానీ 40 మంది ఆర్.ఎం.పి, పి.ఎం.పి సభ్యులు ముకుమ్మడిగా రాజీనామా చేసారనే వార్త ను ఖండించారు. ఈ విషయాన్ని జిల్లా కమిటీ పక్షాన జిల్లా అధ్యక్షులు, పొనుగోటి భుజంగరావు ,జిల్లా ప్రధాన కార్యదర్శి,జిల్లా క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు, గుణగంటి వెంకన్న గౌడ్ ఎస్పీ వెంకటప్పయ్య, జిల్లా నాయకులు, దొంతగాని రవి బాబు , మునగాల మండల అధ్యక్షులు ఎరుకల శ్రీశైలం గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి దాచేపల్లి మురళీకృష్ణ ,చిరందాసు ఉపేంద్ర చారి, పురుషోత్తం బాబు, అనిల్, ఖాదర్ లు తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.

## న్యూ విజన్ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు....

### తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ...

### పాఠశాల డైరెక్టర్ కార్తీక్ రాజా..........



కోదాడ పట్టణంలోని న్యూ విజన్ స్కూల్ లో బుధవారం చిన్నారులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలతో ఆడి పాడారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కార్తీక్ రాజా మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి, సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని బతుకమ్మ పండుగ విశిష్టతను చిన్నారులకు తెలియజేసేలా పాఠశాలలో బతుకమ్మ పండుగ నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం బతుకమ్మ పాటలతో చిన్నారుల ఆటలతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ స్పెషల్ అడ్మిషన్లు కేవలం రెండు రోజులు గడువు మాత్రమే.

**చివరి తేది అక్టోబర్ 13తో ముగియునున్న అడ్మిషన్ల ప్రక్రియ**

**ఒకే ఏడాది లో ఇంటర్ పూర్తి**

**14 సంవత్సరలు నిండినవారు పది రాసుకునే చాన్స్**

**ఎలాంటి విద్యర్హతలు లేకున్న పది రాసుకునే అవకాశం**

**లక్ష్య డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్...**

ఓపెన్ టెన్త్ ఇంటర్ ప్రవేశాలు తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం 2023 -24 విద్య సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ల స్వీకరిస్తున్నట్లు. లక్ష్యడిస్టెన్స్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు వారు మట్లాడుతు దూర విద్య తో ఉద్యోగ ఉపాధి అవకాశాలకు దగ్గర కావాలని అన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఓపెన్ టెన్త్ ఇంటర్ ప్రవేశాల ఆయన మాట్లాడారు. 14 సంవత్సరాలు నిండిన వారు చదవడం రాయడం వస్తే పదవ తరగతి పరీక్ష రాసుకునే అవకాశం ఉందని, అదేవిధంగా ఇంటర్ ను ఒకే సంవత్సరంలో పూర్తి చేయవచ్చని తెలిపారు. పలు కారణాలతో చదువు మధ్యలో నిలిపివేసిన వారు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిరుద్యోగులు మహిళలు ప్రజా ప్రతినిధులు ఓపెన్ కోర్సుల ద్వారా అర్హతలను పెంచుకోవచ్చని సూచించారు. అదేవిదంగా గ్రూపులు ఎంపీసీ, బీఐపీసీ,సైన్స్ ఆర్ట్స్ గ్రూపుల ద్వారా ఆయా గ్రూప్ లలో చెరవొచని అన్నారు అదేవిధంగా ఈ సర్టిఫికేట్ ద్వారా పై చదువులకి మరియు ప్రభుత్వ ప్రమోషన్స్ ఈ సర్ఫికేటే ఉపయగపడుతుంది అని. ఈనెల 13వ తేదీ అడ్మిషన్లకు చివరి రోజుని పూర్తి వివరాలకు లక్ష్య డిస్టెన్స్ అకాడమీ నయా నగర్ బ్రిలియంట్ స్కూల్ పక్కన సెల్ నెంబర్ 9542107771,7981528312 ను సంప్రదించాలని కోరారు.



## పఠాన్‌కోట్ దాడి సూత్రధారి, భారత్ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది షాహిద్ హతం!

భారత మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, పఠాన్‌కోట్ దాడి సూత్రధారి షాహిద్ లతీఫ్ ఈ ఉదయం హతమయ్యాడు. పాకిస్థాన్‌లోని సియోల్‌కోట్‌లో గుర్తుతెలియని సాయుధులు అతడిని కాల్చిచంపారు. ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ సభ్యుడైన 41ఏళ్ల షాహిద్‌పై భారత్‌లో పలు కేసులున్నాయి. 12 నవంబరు 1994లో ఉపాచట్టం కింద అరెస్ట్ అయిన అతడు 16 ఏళ్లపాటు జైలు జీవితం గడిపాడు.

2010లో వాఘా బోర్డర్ ద్వారా పాక్ చేరాడు. 2 జనవరి 2016లో పఠాన్‌కోట్‌లో జరిగిన ఉగ్రదాడిలో అతడు కీలక పాత్ర పోషించాడు. సియోల్‌కోట్ నుంచే ఈ దాడిని పర్యవేక్షించిన షాహిద్.. ఇందుకోసం నలుగురు ఉగ్రవాదులను పంపాడు.

## యువత కోసం నరేంద్రమోదీ ప్రభుత్వం సరికొత్త పథకం

యువత కోసం కేంద్ర ప్రభుత్వం సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మేరా యువ భారత్/మై భారత్ పేరుతో ఓ స్వయంప్రతిపత్తి కలిగిన వేదికను ఏర్పాటు చేసేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దీని ద్వారా యువత నైపుణ్యాభివృద్ధి, వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం లక్ష్యం. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ మీడియాతో పంచుకున్నారు. యువత నైపుణ్యాభివృద్ధికి ఒక డిజిటల్ వేదికను తీసుకురావడమే మేరా యువ భారత్ లక్ష్యమని తెలిపారు. యువత తమకు కావాల్సిన అవకాశాలను పొందడంతో పాటు సుసంపన్న
భారత్ ఏర్పాటుకు ప్రభుత్వానికి, పౌరులకు మధ్య వారధులుగా వ్యవహరిస్తారన్నారు. ఈ వేదిక ద్వారా 15 నుంచి 29 ఏళ్ల వయస్సు ఉన్న వారికి ప్రయోజనం ఉంటుందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా అక్టోబర్ 31న ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. అలాగే, కేబినెట్ భేటీలో కొన్ని ఖనిజాలకు సంబంధించి రాయల్టీ రేట్లను నిర్ణయించారు. లిథియం, నియోబియం మూడు శాతం, అరుదుగా లభించే మరో ఖనిజంకు ఒక శాతం రాయల్టీ విధించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

## మునుపటి గాజా ఇక అసాధ్యం

- మొదటి పేజీ తరువాయి
తెలిపారు. గాజా మునుపటి స్థితిలోకి వెళ్లడం అసాధ్యమని తేల్చి చెప్పారు. ఇందుకు హమాస్ విచారించడం ఖాయమన్నారు. గాజాలో మార్పును హమాస్ కోరుకుంటోందని, అది అనుకున్న స్థితి నుంచి 180 డిగ్రీలు మారుతుందన్నారు. అంతిమంగా హమాస్ ను ఇజ్రాయెల్ ఏరిపారేస్తుందన్నారు. హమాస్ సీనియర్ సభ్యులను అంతమొందించడమే తమ లక్ష్యమని ఇజ్రాయెల్ రక్షణ దళాల అధికార ప్రతినిధి అడ్మిరల్ డానియల్ హగారి తెలిపారు. దక్షిణ ఇజ్రాయెల్ లో హమాస్ మిలిటెంట్ల కోసం ఇప్పటికీ గాలిస్తున్నట్టు చెప్పారు. మరోవైపు రెండు దేశాల మధ్య యుద్ధం బుధవారం ఐదో రోజుకు చేరుకుంది. గాజా స్ట్రిప్ పై ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు దాడిని కొనసాగిస్తున్నాయి. దీంతో గాజాలో భవనాలు తునాతునకలు అవుతున్నాయి. గాయపడిన వారితో గాజాలోని ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. ఇప్పటి వరకు ఇరువైపులా 2,000కుపైనే మరణించినట్టు సమాచారం. ఇందులో ఎక్కువ ప్రాణ నష్టం ఇజ్రాయెల్ వైపు నుంచే ఉంది.

## సీఎం అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న తీన్మార్ మల్లన్న..

గతంలో బీజేపీలోకి వెళ్లిన తీన్మార్ మల్లన్న రోజుల వ్యవధిలోనే ఆ పార్టీ నుంచి బయటకు వచ్చేశారు. ఆ తర్వాత కాంగ్రెస్ లోకి వెళ్తారనే ప్రచారం పెద్ద ఎత్తున సాగింది. మరోవైపు సొంత పార్టీని స్థాపించి తన టీమ్ సభ్యులను కూడా ఎన్నికల బరిలోకి దింపుతారనే ప్రచారం జరిగింది. తాజాగా ఆయనకు సంబంధించి మరో వార్త వైరల్ అవుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరపున
ఆయన పోటీ చేయనున్నారని సమాచారం. అంతేకాదు ఆ పార్టీ తరపున ఆయనే సీఎం అభ్యర్థి అని చెపుతున్నారు. మేడ్చల్ నుంచి తీన్మార్ మల్లన్న పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని సమాచారం.

## ఈసీ కీలక నిర్ణయం.. రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీ మార్పు

- మొదటి పేజీ తరువాయి
కాంగ్రెస్ సహా వివిధ పార్టీలు ఈసీకి లేఖ రాశాయి. ఆ రోజున పెద్ద ఎత్తున పెళ్లిళ్లు, ఎంగేజ్‌మెంట్లు, ఇతర శుభకార్యాలు ఉన్నాయని, ఆ రోజున పోలింగ్ నిర్వహిస్తే ఓటింగ్ శాతం భారీగా తగ్గుతుందని, కాబట్టి మరో తేదీని పోలింగ్ కోసం ప్రకటించాలని కోరాయి. ఈ మేరకు ఈసీకి లేఖ రాశాయి. పార్టీల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న ఈసీ పోలింగ్ తేదీని నవంబర్ 23కు బదులు నవంబర్ 25కు మార్చింది. నవంబర్ 23న రాజస్థాన్‌లో 50,000కు పైగా పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు ఉన్నాయి. ఈ సమయంలో శుభకార్యాలకు అటెండ్ అయ్యేవారు, వ్యాపారం కోసం చూసేవారు ఓటు వేసేందుకు మొగ్గు చూపకపోవచ్చు. అందుకే ఈసీ కూడా పార్టీల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకొని, పోలింగ్ తేదీని మార్చింది.

## తెలంగాణ ఎన్నికల బరిలో షర్మిల, విజయమ్మ..

## రెండు స్థానాల నుంచి షర్మిల పోటీ?

- మొదటి పేజీ తరువాయి
పేర్లు ఖరారైనట్లుగా తెలుస్తోంది. సూర్యాపేట నుంచి పిట్ట రాంరెడ్డి, సత్తుపల్లి గుడిపల్లి నుంచి కవిత, బోధన్ నుంచి సత్యవతి, కల్వకుర్తి నుంచి అర్జున్ రెడ్డి, వనపర్తి నుంచి వెంకటేశ్వర రెడ్డి, నర్సంపేట నుంచి శాంతికుమార్, అదిలాబాద్ నుంచి బెజ్జంకి అనిల్, చేవెళ్ల నుంచి దయానంద్, గజ్వేల్ నుంచి రామలింగారెడ్డి, సిద్దిపేట నుంచి నర్సింహారెడ్డి, సిరిసిల్ల నుంచి చొక్కాల రాము, కామారెడ్డి నుంచి నీలం రమేశ్, అంబర్ పేట నుంచి గట్టు రామచంద్రరావులు బరిలో ఉంటారని తెలుస్తోంది.

## ఎలక్షన్ డ్యూటీ లో వీడియో గ్రాఫర్లను ఫోటో అండ్ వీడియో యూనియన్ ద్వారా డ్యూటీ లోకి తీసుకోవాలని ఆర్డిఓ కి వినతి పత్రం ఇచ్చిన ఫోటోగ్రాఫర్లు



సూర్యాపేట జిల్లా కోదాడ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 2023 సాధారణ ఎన్నికల్లో వీడియో గ్రాఫర్ల డ్యూటీలోకి తీసుకోవాలని యూనియన్ తరపున ఆర్డీవో సూర్యనారాయణ ని కలిసి వినతి పత్రం అందజేసిన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ దానికి ఆర్డీవో సానుకూలంగా స్పందించి యూనియన్ తరపున వీడియో గ్రాఫర్లని తీసుకుంటామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఫోటోలు అధ్యక్షులు పిల్లుట్ల వెంకట్,ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్ ,జెమిని నరేష్ ,సలిగంటి మురళి, హర్ష, బాలు, శ్యామల, సైదులు అల్లాబక్ష పలువురు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి భాధ్యత

● మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శిగా ముత్యాల పూర్ణచందర్



**శుభ తెలంగాణ :**కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీలలో భాగంగా హౌబా జిల్లా కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీగా సీనియర్ నాయకులు పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించి ముత్యాల పూర్ణచందర్ ముదిరాజును నియమించడం జరిగింది. ఈ నియామకం మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ముత్యాల పూర్ణచందర్ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి మరియు పెద్దవంగర మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ మరియు నాతోటి ముఖ్య నాయకులు, కార్యకర్తలు నాపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పజెప్పిన నాయకులకు నా యొక్క కృతజ్ఞతలు. ఇకపై పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ జెండా ఎగిరేంతవరకు పార్టీకి అహర్నిశలు కష్టపడి శ్రమిస్తానని ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా నిలబడతానని తెలిపారు..

# విక్రమ్ గౌడ్ స్వగ్రామంలో ఘనంగా సన్మానం చేసిన కుసంగి గ్రామస్తులు



**శుభ తెలంగాణ :**మెదక్ జిల్లా టేక్మాల్ మండలానికి చెందిన విక్రమ్ గౌడ్ తనకు రెండవసారిగా జోగిపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా అవకాశం కల్పించిన అందోల్ స్థానిక ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ కు రుణపడి ఉంటానని విక్రమ్ గౌడ్ అన్నారు పార్టీలో కష్టపడ్డ వారికి తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందని ఆయన కొనియాడారు నాకు ఆ స్వగ్రామమైనటువంటి కుసంగి గ్రామం నుండి నాకు అవకాశం ఎంతో సంతోషిస్తున్నానని అన్నారు మా గ్రామంలో ఉన్నటువంటి పెద్దల సలహాలతో మా అనుచరుల సందేశాలతో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పెద్దలు రామకృష్ణారెడ్డి మాజీ సర్పంచ్ మొగల్ రెడ్డి మాజీ ఎంపిటిసి మల్లయ్య పెద్దలు డాకురు లక్ష్మయ్య తలారి ఎడవయ్య సత్యనారాయణ గౌడ్ వీరందరి సలహాలు తప్పనిసరిగా తీసుకుంటానని విక్రమ్ గౌడ్ అన్నారు గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని అన్నారు అనంతరం రెండవసారి జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా కుసంగి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో విక్రమ్ గౌడ్ కు ఘనంగా సన్మానం చేశారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొగల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ డాకూరి లక్ష్మయ్య సత్యనారాయణ కుంట సంగయ్య కుంట రవి లింగమయ్య పెంటేష్ సురేష్ హరికిషన్ మహేష్ యాదగిరి రవి బిక్షపతి మరియు తదితరులు పాల్గొన్నారు

# రామచంద్రపురం గ్రామ శాఖ అధ్యక్షులు మోహన్ రావును కొనసాగించాలి



**శుభ తెలంగాణ :**మండలంలో రామచంద్రపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దూదిమెట్ల మోహన్ రావుని కొనసాగించాలని ఎంపిటిసి మండల ప్రచార కార్యదర్శి మోహన్ జీ, మరియు జిల్లా వైస్ చైర్మన్ రాము నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 ఎంపీటీసీ ఎన్నికల నాటి నుండి నేటి వరకు మోహన్ రావు రామచంద్రపురం గ్రామపంచాయతీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని అతనినె గ్రామ శాఖ అధ్యక్షుడుగా కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మండల ప్రచార కార్యదర్శి మోహన్ జీ బానోత్ బానోత్ జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ బానోత్ రాము నాయక్,మహిళా మండల అధ్యక్షురాలు తమీర.నిర్మలారెడ్డి,జగత్రావుపేట సర్పంచ్ కారం భాస్కర్ తమ్మిశెట్టి రాందాస్, ఇస్లాపురం సర్పంచ్ యాప రామకృష్ణ,బానోత్ సుధాకర్,కృష్ణ,రామకోటి,గ్రామ రామచంద్రపురం మాజీ ఎంపిటిసి జన్నారపు.భాస్కరరావు,ఉపాధ్యక్షుడు చింత లక్ష్మీనారాయణ,నదునూరి లింగయ్య,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ వాయిస్ చేర్మెన్ గారిని సన్మానించిన ఇర్విన్ బీఆర్ఎస్ నాయకులు



**(రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :**తెలంగాణ ప్రభుత్వం నూతనంగా నియమించిన మిషన్ భగీరథ వాయిస్ ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్ గారిని వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమం లో ఇర్విన్ వార్డు సభ్యులు పగడాల శ్రీశైలం మరియు బిఆరెస్ నాయకులు పగడాల వెంకటేష్ పగడాల శేఖర్ పగడల లక్ష్మణ్ బొడ్డుపల్లి రమేష్ పగడాల మల్లేష్ నర్సంపల్లి సర్పంచ్ హన్మనాయక్ అర్కపల్లి ఉపసర్పంచ్ బిక్కు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పాటుపడతా

● కుంభం అనిల్ కుమార్ రెడ్డి
● ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి
● పలు గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు
● అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసి పని చేస్తాం



**వలిగొండ శుభ తెలంగాణ :**కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతి గడపగడపకు తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ గెలుపు నాకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం రోజున వలిగొండలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి రెండు నెలలుగా వీడిన బాధ తన మనసును ఎంతో కలిసివేసిందని అందుకోసం ప్రజల కోరిక మేరకు కాంగ్రెస్ పార్టీ ఉన్నంతకాలం తన జీవితాన్ని త్యాగం చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీలో ఎవరికి టికెట్ ఇచ్చినా కూడా పనిచేస్తామని కూడా ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎవరు అధైర్య పడకూడదని పార్టీ ఇచ్చిన సూచనలు పాటిస్తూ ప్రతి గ్రామంలోని గ్రామ అధ్యక్ష కార్యదర్శులు ఒక నియమావాలిని రూపొందించుకుంటూ గ్రామస్థాయిలో భూత్ లను ఏర్పరచుకోవాలని దీని ద్వారా ప్రతి ఒక్క ఓటర్ను కలిసి తమ అభ్యర్థనను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన అన్నారు. అనంతరం వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి నూతన కార్యకర్తలు చేరడం జరిగింది. వారు కూడా పార్టీ కోసం పనిచేయాలని వారికి సూచనలు ఇచ్చారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని ఆయన ప్రజలను ద్వేషించి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్, మండల ఎంపీపీ నూతి రమేష్ రాజు, ఎంపీటీసీలు కుందారపు యశోద కొమురయ్య పల్లేర్ల భాగ్యమ్మ రాజు సర్పంచ్ బోల్ల లలిత శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, గరిసె రవి, పలుసం సతీష్ గౌడ్, బద్దం సంజీవరెడ్డి, పాలకూర్ల వెంకటేశం, గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, అధ్యక్షులు కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ప్రజలే బాస్ లు..

జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి..



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :** కాంగ్రెస్, బిజేపీ పార్టీలకు బాస్ లు ఢిల్లీలో ఉంటారని, బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలే బాస్ లు అని జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. బొంగులూరు ప్రమిద కన్వెన్షల్లో జరిగిన ఆ పార్టీ ఎన్నికల సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ పాలనను మనం కండ్లారా చూసామని కుర్చీల కుమ్ములాటలు తప్ప ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. బిజేపీ ఆలులేదు చూలులేదు అప్పుడే అధ్యక్ష పదవి కుమ్ములాటలు, మార్పులు చేర్పులు చూసామని గుర్తుచేశారు. స్థిరమైన నాయకత్వం వల్లే తెలంగాణ దేశంగా అభివృద్ధి చెందుతున్నదన్న వాస్తవాన్ని ప్రజలు గ్రహించారని అన్నారు. శాంతిభద్రతలు, అభివృద్ధి, సంక్షేమం ప్రధాన లక్ష్యాలుగా కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణను అగ్రగామిగా తీర్చిదిద్దు తున్నదని చెప్పారు. ప్రతిరంగంలో గతంలో పరిస్థితులను ప్రజలకు గుర్తుచేసి జరిగిన అభివృద్ధిని వివరించాలని ఎమ్మెల్యే సూచించారు. ఎన్నికలప్పుడు మాత్రమే వచ్చి డబ్బులు వెదజల్లే కాంగ్రెస్ నాయకులను ప్రజలు ఛీదరించుకుంటున్నారని అన్నారు. యాభై రోజులు పార్టీకోసం పనిచేయాలని ఐదేండ్లు పనులకు నిజాయితీగా సేవచేద్దామని కార్యకర్తలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి, డిసిబిబి వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎరుపుల చంద్రయ్య, ఎంపీపీ కృపేష్, నర్మద జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, అక్బర్ పాషా, మండల పార్టీ అధ్యక్షులు బుగ్గ రాములు, కర్నాటి రమేష్ గౌడ్, చీరాల రమేష్, కృష్ణారెడ్డి, జంగయ్య, తుర్కయాంజల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వేముల అమరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, సర్విలియన్స్ బృందాలతో కలెక్టర్ సమీక్ష...



**ఇబ్రహింపట్నం, శుభ తెలంగాణ :**సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో బుధవారం ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, సర్విలియన్స్ బృందాలతో జిల్లా కలెక్టర్ హరీష్ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. అక్టోబర్, 9 మధ్యాహ్నం నుండి రాష్ట్రంలో ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినందున రంగారెడ్డి జిల్లాలో సైతం నియమావళి అమల్లోకి వచ్చిందని అన్నారు. అధికారులకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (%వీజజ%) నిబంధనలు, ఫ్లయింగ్ స్క్వాడ్, సర్విలియాన్ టీంల బాధ్యతలను తెలియజేశారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరికి సమానంగా వర్తిస్తుందని సూచించారు. జిల్లాలో 52 ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు, 24/7పర్యవేక్షణ చేస్తుంటాయని తెలిపారు. జిల్లాలోని నలుమూలల చెక్ పోస్ట ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అక్రమంగా డబ్బు, మద్యం సరఫరా, ప్రలోభాలు, బహుమతులు ఇవ్వడం వంటి వాటిని పకడ్బందీగా నియంత్రించాలని ఆదేశించారు.

సి.విజి యాప్ ద్వారా కానీ 1950 టోల్ ఫ్రీ లేదా కంట్రోల్ రూంకు ఫిర్యాదులు వస్తె 15 నిమిషాల్లో నే చేరుకునే విధంగా లొకేషన్ లు చూసి ఉండాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా సమస్యాత్మక ప్రదేశాలలో ప్రత్యేకమైన ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు సకాలంలో చేరుకోలేని పక్షంలో కంట్రోల్ రూంకు లేదా 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయపార్టీలు, అభ్యర్థులు చేసే ప్రతీ ఖర్చును ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా సమస్యలు ఉంటే సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేసే విధంగా ఎన్నికల కమిషన్ యాప్ రూపొందించిందని తెలిపారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాలలో కంప్లైంట్ ని ఛేదించి సమస్య పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. లేని పక్షంలో కేంద్ర ఎన్నికల కమిషను ఫిర్యాదు చేరుకుంటుందని తెలిపారు. పౌరులు ఎవరైనా ఎన్నికలపై తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి 1950 హెల్ప్ లైన్ 24/7 అందుబాటులో ఉంటుందనిఅన్నారు.

జిల్లాలో స్టాటిస్టిక్ సర్వలెన్స్ టీం (%టూ%) చురుకుగా పని చేయాలని ఎక్కడైనా 50వేల రూపాయల కన్నా అధికంగా రవాణా చేస్తున్నట్లు గుర్తిస్తే ఎలాంటి ఆధారాలు లేకుండా సందేహాస్పదంగా ఉంటే దానిని వెంటనే సీజ్ చేయాలనితెలిపారు. ఎక్కువ విలువ గల వస్తువులు ఉన్నా వీడియో, సిసి టీవీ కవరేజ్ చేయాలని అన్నారు. జిల్లాలో జిల్లా ఫిర్యాదుల కమిటీ ఉంటుందని దానికి జిల్లా పరిషత్ సీఈఓ ఛైర్మన్ గా ఉంటారని తెలిపారు. లక్ష నుండి పది లక్షల వరకు ఉన్నచో ఇట్టి సమాచారాన్ని ఇన్కమ్ టాక్స్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయడం, లేదా ప్రలోభాలకు గురిచేయడం లాంటి ఏ కార్యక్రమం చేసినా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉదాహరణకు పెండ్లీలు, పండగల పేరుతో భోజనాలు ఏర్పాటు చేయడం,కానుకలు ఇవ్వడం వంటివి చేయరాదన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రతి అధికారి సమన్వయంతో కలిసి పని చేయాలని, ఎన్నికల విధులలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూఆధికారి సంగీత, జిల్లా విద్యాశాఖ అధికారి సూసిందర్ రావు, ఎన్నికల విభాగం అధికారి సైదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టేక్మాల్ నూతన తాసిల్దారుగా కృష్ణ



**శుభ తెలంగాణ :**మండలం నూతన తాసిల్దార్ గా జి కృష్ణ మంగళవారం నాడు బాధ్యతలు స్వీకరించారు ఈయన రెండు నెలలుగా ప్రైవేట్ మండలం తాసిల్దారుగా నిధులు నిర్వహించి బదిలీపై టేక్మాల్ మండలానికి వచ్చారు టెక్ మాల్ లో ఉన్న ఎమ్మార్వో మల్లయ్య రేగుడ్ మండలం కు బదిలీ అయ్యారు నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ కృష్ణ కు కార్యాలయం సిబ్బంది ఘన స్వాగతం పలికారు రైతులందరికీ సిబ్బంది సహకరించాలని ఎమ్మార్వో కృష్ణ అన్నారు సిబ్బందికి మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు.

# రగ్బీ క్రీడలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన జై కేసారం విద్యార్థులు

● గ్రామ సర్పంచ్ కే సైదులు



**శుభ తెలంగాణ :**తెలుగు.చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ నెల 12 నుండి 14 వరకు మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో జరిగే రాష్ట్ర స్థాయి రగ్బి క్రీడ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం మోహన్ రెడ్డి తెలిపారు. అండర్-17 రగ్బి క్రీడలో రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికైన విద్యార్థులలో ఎం హర్షిత, బి సింధు, ఎం చందన, ఏ నందిని, ఎం కళ్యాణి విద్యార్థినీలు ఉన్నారు . ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కె సైదులు పాల్గొని మాట్లాడుతూ తమ గ్రామ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా గర్వంగా ఉందని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి దేశ కీర్తి ప్రతిష్టలను పెంపొందించాలని తెలిపారు .రాష్ట్రస్థాయి జట్టు పోటీలకు ఎంపికైన విద్యార్థులను జై కేసారం గ్రామ సర్పంచ్ కే సైదులు, ఎంపీటీసీ మందుల శ్రీశైలం, ఉప సర్పంచ్ బి యమున, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

# జిల్లాలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు





- అనుమతులు లేకుండా ఎటువంటి సభలు, సమావేశాలు నిర్వహించరాదని
- జిల్లా కలెక్టర్ హరీష్,ఎన్నికల విభాగం అధికారి సైదులు
- ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించే వారిపై సంబంధిత చట్టాలను
- అనుసరిస్తూ కేసులు నమోదు

**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**రంగారెడ్డి జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరీష్ తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో రాష్ట్ర శాసన సభ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన సందర్భంగా కలెక్టర్ హరీష్ విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అక్టోబర్ 9 నుండే అమలులోకి వచ్చిందని, డిసెంబర్ 5వ తేదీ వరకు కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు. జిల్లాలో మహేశ్వరం, షాద్ నగర్, చేవెళ్ళ, ఎల్.బి.నగర్, శేరిలింగంపల్లి, రాజేందర్ నగర్,ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి ఎనిమిది శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయని వివరించారు. ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చినందున అనుమతులు లేకుండా ఎటువంటి సభలు, సమావేశాలు నిర్వహించరాదని, నిర్వహించాల్సి వస్తే తప్పనిసరిగా ముందస్తుగా లిఖిత పూర్వకంగా అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారుల నుండి అనుమతులు పొందాలని సూచించారు. జిల్లాలో ఎంసిఎంసి, సోషల్ మీడియా బృందాలు పని చేస్తాయని తెలిపారు. ఎనిమిది నియోజక వర్గాలలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ , వీడియో సర్వేలెన్స్ బృందాలు పని చేస్తాయని జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. నవంబర్ 3వ తేదీ నుండి ఎన్నికల వ్యయ పరిశీలకుల బృందాలు ఏర్పాట్లు అవుతాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 33 లక్షల 56 వేల 056 మంది ఓటర్లు ఉన్నారని, ఇందుకు గాను 3369 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో 1206 సమస్యాత్మక, 10 వనరబుల్ పోలింగ్ కేంద్రాలలో పోలీసు బందోబస్త్ తోపాటు మైక్రో అబ్జర్వర్స్ పరిశీలిస్తారని తెలిపారు.మొత్తం ఓటర్లలో 16 లక్షల 15 వేల 876 మంది మహిళా ఓటర్లు, 17 లక్షల 38 వేల 994 మంది పురుష ఓటర్లు, 596 మంది ఇతర ఓటర్లు, 590 సర్వీసు ఓటర్లు ఉన్నారని తెలిపారు. 18 - 19 సంవత్సరాల వయస్సు కలిగిన యువ ఓటర్లు 66 వేల 359 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించే వారిపై సంబంధిత చట్టాలను అనుసరిస్తూ కేసులు నమోదు చేస్తామని అన్నారు కోడ్ ఉల్లంఘన గురించి ప్రజలు నేరుగా 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చని, అలాగే ఈసారి కొత్తగా సీ-విజిల్ యాప్ ను కూడా ఎన్నికల సంఘం అందుబాటులో తెచ్చిందన్నారు. ఈ యాప్ ద్వారా కోడ్ ఉల్లంఘన అంశాలు లైవ్ ఫోటోలు, వీడియోలు తీసి ఈ.సీ దృష్టికి తేవచ్చని సూచించారు. 80 ఏళ్ళు పైబడిన వృద్ధులు, దివ్యంగ ఓటర్లు ఇంటి నుండి ఓటు వేసే వెసులుబాటు కల్పిస్తూ ఈ.సీ నిర్ణయం తీసుకుందని, ఎన్నికల ప్రకటన వెలువడిన ఐదు రోజులలోపు 12-డి ఫారం భర్తీ చేసి బీ.ఎల్.ఒలకు ఇవ్వాల్సి ఉంటుందని కలెక్టర్ సూచించారు. జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఫ్లైయింగ్ స్కాడ్ బృందాలు పని చేస్తాయని తెలిపారు.జిల్లాలో సార్వతిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుటకు ముందస్తుగా సమావేశాలు నిర్వహించామని, నోడల్ అధికారులను, సర్వేలెన్స్, ఫ్లైయింగ్ స్కాడ్స్, సిబ్బందిని నియమించామని తెలిపారు. అధికారులకు కేటాయించిన విధులపై ఇప్పకే పలుధపాలు శిక్షణ, సమావేశాలు నిర్వహించామని అన్నారు.జిల్లాలో బుధవారం వరకు ఒక కోటి 62 లక్షల, 65 వేల 360 రూపాయల నగదును మద్యం 24 లీటర్లు సీజ్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఎన్నికల విభాగం అధికారి సైదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్ఆర్ యువసేన నియామక పత్రాలు అందజేసిన

టిపిసిసి ఉపాధ్యక్షులు మల్రెడ్డి రంగారెడ్డి..



**శుభ తెలంగాణ :**ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మల్ రెడ్డి రంగారెడ్డి యువసేన నియామక పత్రాలు బుధవారం తొర్రూర్ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఏ బ్లాక్ ఎంఆర్ఆర్ అధ్యక్షులు మంకాల కరుణకర్, ఎంఆర్ఆర్ యువసేన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ ముచ్చర్ల సంపత్, ఎంఆర్ఆర్ యువసేన ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు రావణమోని లింగం ముదిరాజ్, ఎంఆర్ఆర్ యువసేన ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు చింతపట్ల జగదీశ్వర్ (కిరణ్), ఎంఆర్ఆర్ యువసేన మంచాల మండల అధ్యక్షులు రావుల రాఘవ కురుమ, ఎంఆర్ఆర్ యువసేన మంచాల మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ జెనిగే మహేష్ యాదవ్, ఎంఆర్ఆర్ యువసేన యాచారం అధ్యక్షులు పఠాన్ అఖిల్ ఖాన్, ఎంఆర్ఆర్ యువసేన ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు నీళ్ల మహేష్ గౌడ్ ఎంఆర్ఆర్ యువసేన నియామక పత్రాలు వారు అందజేశారు. కాంగ్రెస్ పార్టీకి వెన్నంటే ఉంటూ వచ్చే ఎన్నికల్లో మల్రెడ్డి రంగారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకునేలా ఎంఆర్ఆర్ యువసేన పనిచేస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు భూపతి గల్ల మైపాల్ రెడ్డి, చిలుకా మధుసూదన్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు ఏర్పుల పాండురంగారెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకురాలు అమృత సాగర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల బాల శివ గౌడ్, మాజీ ఎంపీపీ కుర్ర జ్యోతి శ్రీనివాస్ నాయక్, ఇబ్రహీంపట్నం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్, ఎంపిటిసి అరవింద్ నాయక్, ఓబీసీ సెల్ అధ్యక్షులు సుబ్బురు పాండు, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సుబ్బూరు మల్లిక, లక్కరాజు ప్రశాంత్ కుమార్, మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఆనంద్ కుమార్, గౌనీ బాలరాజ్ గౌడ్, కుంట్ల ఉదయ్పాల్ రెడ్డి, పోలేమోని రామకృష్ణ యాదవ్, నాయకులు సోప్పరి రవికుమార్ రెడ్డి, గారి శ్రీకాంత్, సాయి తేజ, కొంకని విజయ్, ముత్యాల రాజశేఖర్, జమాల్పూర్ శ్యామ్ లాల్, ఇమ్రాన్, సోహేల్, పగడాల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాక్షస పాలనకు చమర గీతం పాడుదాం...

- గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం..
- టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి..



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :**తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో స్థానిక కౌన్సిలర్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో గడపగడపకు ఆరు గ్యారెంటీ కార్డుతో ఇంటింటికి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ కార్డుతో గడప గడపకు కాంగ్రెస్ అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించాలనే ఉదేశ్యంతో డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామిరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను నెరవేర్చలేక ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయారని ఏదేమైనాప్పటికీ బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇసి. శేఖర్ గౌడ్ (మామ), పీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు జయమ్మ, బి బ్లాక్ అధ్యక్షులు భాస్కర్ చారి, సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధన్ రాజ్ గౌడ్, ఫ్లోర్ లీడర్ కోశిక ఐలయ్య, సీనియర్ నాయకులు సామ భీం రెడ్డి, కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్, కుంట గోపాల్ రెడ్డి, సహకార బ్యాంక్ డైరెక్టర్ ముత్యాల రాజశేఖర్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుడ్ల అర్జున్, మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొంతం వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు దేవిరెడ్డి కమల్ రెడ్డి, ఓర్సు శ్రీనివాస్, నాయకులు గుండ శ్రీశైలం, పనాల మధుసూదన్ రెడ్డి, కొత్తకుర్మ కుమార్, గుడ్ల తిరుమలేష్, గుండ నరసింహా, గిరిధర్, లక్ష్మిపతి, సంతోష్, నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులసంఘాల ముఖ్య నాయకుల సమావేశం..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్ ఆధ్వర్యంలో బీసీ కుల సంఘాల ముఖ్య నాయకుల సమావేశం బుధవారం కర్మన్ఘట్ లక్ష్మి కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి వారి అభివృద్ధికి పాటుపడుతున్నదని అన్నారు. బీసీలకు బీసీ బందు ఆత్మగౌరవ భవనాలు వృత్తిదారులకు పనిముట్లకు ఆర్థిక సాయం విద్యార్థులకు విదేశీ విద్య మొదలగు కార్యక్రమాలు మన ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో చేయడం జరుగుతుందని తెలిపారు. ఎల్బీనగర్ ట్రాఫిక్ రద్దని తగ్గించడానికి ఫ్లైఓవర్లు, అండర్పాస్ లు నిర్మించి సిగ్నల్ ఫ్రీ రహితంగా మార్చాము,118 జీవో తీసుకొచ్చి యు.ఎల్.సి సమస్యలను పరిష్కరించాము, ఆస్తి పన్నులు తగ్గించాము అదేవిధంగా ఫ్రూట్ మార్కెట్ ను తరలించి ఆ స్థలంలో వెయ్యి పడకల ఆసుపత్రిని, 27 అంతస్తులతో 1200 కోట్లతో నిర్మాణం చేపట్టామన్నారు. అనంతరం సమావేశానికి అధ్యక్షత వహించిన ఓరుగంటి వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ బీసీలకు చట్టసభలో రిజర్వేషన్లు పెంచాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం పాక్ చేయించి కేంద్ర ప్రభుత్వానికి పంపినప్పటికీ బిజెపి ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడం శోచనీయమని అన్నారు. బిచ్చం ప్రజలకు అందుబాటులో ఉంటు ఎల్బీనగర్ అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సుధీర్ రెడ్డినే వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కుంట్లూరు వెంకటేష్ గౌడ్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రాచమల్ల బాలకృష్ణ, ముదిరాజ్ సంఘం కావలి నరసింహ ముదిరాజ్, ఢిల్లీ గోపాల్, కుమ్మరి సంఘం నాయకులు దూగుంట నరేష్, యాదవ్ సంఘం నాయకులు నారగోని శ్రీనివాస్ యాదవ్, సాగర ఉప్పర సంఘం అధ్యక్షులు అమరేందర్ సాగర్, పెరిక సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బొలిశెట్టి సతీష్ కుమార్, కుర్మ సంఘం నాయకులు నర్రె శ్రీనివాస్, గంగిరెద్దుల సంఘం అధ్యక్షులు నరసింహా, రజక సంఘం నాయకులు పగడాల ఎల్లన్న, బీఆర్ఎస్ నాయకులు రాహుల్ గౌడ్, విజయ్ గౌడ్, జిల్లెల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భూపాల్ నాయక్ తోనే అభివృద్ధి సాధ్యం

- డోర్నకల్ కాంగ్రెస్ టికెట్ భూపాల్ నాయక్ కే ఇవ్వాలి
- కరపత్రాలు ఆవిష్కరించిన మండల ఇంచార్జ్ గణేష్



**నర్సింహులపేట, శుభ తెలంగాణ :**డోర్నకల్ నియోజకవర్గం లో భూపాల్ నాయక్ తోనే అభివృద్ధి సాధ్యమని మండల ఇంచార్జ్ గణేష్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని "భవిష్యత్తుకు భరోసా భూపాల్ నాయక్" అనే కరపత్రలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా యువకుడు, పంచ సూత్రాలను ప్రారంభించిన నాయకుడు, అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న నాయకుడికి కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఐదు అంశాలతో కూడిన నియోజకవర్గ అభివృద్ధి కోసం భూపాల్ నాయక్ భవిష్యత్తుకు భరోసా కరపత్రికలో 2 ఉద్యోగుల కల్పనతో సాఫ్ట్వేర్ కంపెనీ స్థాపన, దశబ్ద కాలంగా పెండింగ్లో ఉన్న జూనియర్, డిగ్రీ కళాశాల, రైతులకు ప్రయోజనం చేకూర్చే పామాయిల్ ఫ్యాక్టరీ, రైతులకు గిట్టుబాటు ధర కల్పించిన కల్పించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు ఆరోగ్య కేంద్రాలు తదితర అంశాలతో కూడిన నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో దశాబ్దికాలంగా ఒకే గిరిజన కుటుంబం లబ్ధి పొందుతుందని , నియోజకవర్గ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని భూపాల్ నాయక్ సారథ్యంలో నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న వారిలో నానావత్ భూపాల్ నాయక్ ప్రథమ స్థానంలో ఉన్నాడని ఆయన అన్నారు. గత 30 సంవత్సరాలుగా నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని, యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పన కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు. గత మూడు నెలల నుండి తన సొంత నియోజకవర్గంలోని పలు ప్రాంతాలు సందర్శించి పరిస్థితులను పరిశీలించారని అభివృద్ధి కోసం ప్రాధాయపడే నాయకుడు భూపాల్ నాయక్ అని ఆయన అన్నారు. సేవా కార్యక్రమాల్లో నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, గిరి, ఉమేష్, షాడో, బాబు, శివకృష్ణ, వివేక్, మనోజ్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో విలేకరుల సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ హరీష్



**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :** జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరీష్ తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో రాష్ట్ర శాసన సభ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన సందర్భంగా కలెక్టర్ హరీష్ విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎలక్షన్ షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అక్టోబర్ 9 నుండే అమలులోకి వచ్చిందని, డిసెంబర్ 5వ తేదీ వరకు కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు. జిల్లాలో మహేశ్వరం, షాద్ నగర్, చేవెళ్ళ, ఎల్.బి.నగర్, శేరిలింగంపల్లి, రాజేందర్ నగర్, ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి ఎనిమిది శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయని వివరించారు. ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చినందున అనుమతులు లేకుండా ఎటువంటి సభలు, సమావేశాలు నిర్వహించరాదని, నిర్వహించాల్సి వస్తే తప్పనిసరిగా ముందస్తుగా లిఖిత పూర్వకంగా అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారుల నుండి అనుమతులు పొందాలని సూచించారు. జిల్లాలో ఎంసిఎంసి, సోషల్ మీడియా బృందాలు పని చేస్తాయని తెలిపారు. ఎనిమిది నియోజక వర్గాలలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ , వీడియో సర్వేలెన్స్ బృందాలు పని చేస్తాయని జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. నవంబర్ 3వ తేదీ నుండి ఎన్నికల వ్యయ పరిశీలకుల బృందాలు ఏర్పాట్లు అవుతాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 33 లక్షల 56 వేల 056 మంది ఓటర్లు ఉన్నారని, ఇందుకు గాను 3369 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో 1206 సమస్యాత్మక, 10 వనరబుల్ పోలింగ్ కేంద్రాలలో పోలీసు బందోబస్త్ తోపాటు మైక్రో అబ్జర్వర్స్ పరిశీలిస్తారని తెలిపారు. మొత్తం ఓటర్లలో 16 లక్షల 15 వేల 876 మంది మహిళా ఓటర్లు, 17 లక్షల 38 వేల 994 మంది పురుష ఓటర్లు, 596 మంది ఇతర ఓటర్లు, 590 సర్వీసు ఓటర్లు ఉన్నారని తెలిపారు. 18 - 19 సంవత్సరాల వయస్సు కలిగిన యువ ఓటర్లు 66 వేల 359 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు

ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించే వారిపై సంబంధిత చట్టాలను అనుసరిస్తూ కేసులు నమోదు చేస్తామని అన్నారు కోడ్ ఉల్లంఘన గురించి ప్రజలు నేరుగా 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చని, అలాగే ఈసారి కొత్తగా సీ-విజిల్ యాప్ ను కూడా ఎన్నికల సంఘం అందుబాటులో తెచ్చిందన్నారు. ఈ యాప్ ద్వారా కోడ్ ఉల్లంఘన అంశాలు లైవ్ ఫోటోలు, వీడియోలు తీసి ఈ.సీ దృష్టికి తేవచ్చని సూచించారు. 80 ఏళ్ళు పైబడిన వృద్ధులు, దివ్యంగ ఓటర్లు ఇంటి నుండి ఓటు వేసే వెసులుబాటు కల్పిస్తూ ఈ.సీ నిర్ణయం తీసుకుందని, ఎన్నికల ప్రకటన వెలువడిన ఐదు రోజులలోపు 12-డి ఫారం భర్తీ చేసి బీ.ఎల్.ఒలకు ఇవ్వాల్సి ఉంటుందని కలెక్టర్ సూచించారు. జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఫ్లైయింగ్ స్కాడ్ బృందాలు పని చేస్తాయని తెలిపారు. జిల్లాలో సార్వతిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుటకు ముందస్తుగా సమావేశాలు నిర్వహించామని, నోడల్ అధికారులను, సర్వేలెన్స్, ఫ్లైయింగ్ స్కాడ్స్, సిబ్బందిని నియమించామని తెలిపారు. అధికారులకు కేటాయించిన విధులపై ఇప్పకే పలుధపాలు శిక్షణ, సమావేశాలు నిర్వహించామని అన్నారు. జిల్లాలో బుధవారం వరకు ఒక కోటి 62 లక్షల, 65 వేల 360 రూపాయల నగదును మద్యం 24 లీటర్లు సీజ్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఎన్నికల విభాగం అధికారి సైదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు..

- అధికారులు ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలి..
- రాచకొండ సీపీ డిఎస్ చౌహాన్ ఐపిఎస్..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాచకొండ సీపీ డిఎస్ చౌహాన్ ఐపిఎస్ పోలీసు సిబ్బందితో బుధవారం ఉప్పల్ ట్రాఫిక్ డీసీపీ ఆఫీస్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం సీపీ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అసెంబ్లీ ఎలక్షన్ల కోసం నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పని చేయాలనీ, ఎన్నికలను ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని రాచకొండ సీపీ అన్నారు. ఎన్నికలకు సంబంధించి ప్రతి అంశంపై అధికారులు సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని, ఒకటికి రెండుసార్లు విషయాలు తెలుసుకొని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని, ఎన్నికల విధులకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తుల మీద నిఘా వేసి ఉంచాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాల గుర్తింపు పట్ల స్పష్టతతో ఉండాలని, ఎన్నికల నిర్వహణ పరికరాలు తీసుకెళ్ళే రూట్ చెక్ చేసుకోవాలని పేర్కొన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద ప్రతిష్ట భద్రత ఏర్పాటు చేయాలని మరియు అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. అత్యవసరం ఉన్న పోలింగ్ స్టేషన్ ప్రాంతాలలో సిసి కెమెరాల ఏర్పాటు, పోలింగ్ స్టేషన్ లో మౌలిక సదుపాయాల ఏర్పాటు ముందుగానే చూసుకోవాలని, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో పనిచేయాలని, ఇంతకు ముందు ఎలక్షన్స్ సమయంలో ఎదురైన సమస్యలను సృష్టించిన వారి పై పూర్తి నిఘా ఉంచాలని, రౌడీ షీటర్స్ ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాలని తెలిపారు. ఎన్నికల సమయంలో లా అండ్ ఆర్డర్ సమస్య, గొడవలు సృష్టంచే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియోలు వైరల్ చేసే విషయాలు, చిన్న విషయాలైన ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్ గా ఉండేలా చూడాలని, సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ అ గ్రామాలపై దృష్టిసారించాలని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ సీపీ అంబర్ కిషోర్ ఝ ఐపీఎస్, యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర ఐపీఎస్, రాచకొండ ట్రాఫిక్ డిసిపి 1 అభిషేక్ మహంతి ఐపీఎస్, మల్కాజిగిరి డీసీపీ దరావత్ జానకి ఐపిఎస్, ఎస్ఓటి డిసిపి 1 గిరిధర్ ఐపీఎస్, మహేశ్వరం డిసిపి శ్రీనివాస్ ఐపీఎస్, ఎస్బీ డీసీపీ బాలస్వామి ఐపిఎస్, డీసిపి సైబర్ క్రైమ్ అనురాధ ఐపీఎస్, డీసీపీ అడ్మిన్ ఇందిరా, ఎల్బీనగర్ డీసీపీ సాయి శ్రీ, ట్రాఫిక్ డీసీపీ 2 శ్రీనివాసులు, ఉమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా విశ్వనాథ్, డీసీపీ క్రైమ్స్ అరవింద్, అడిషనల్ డీసీపీలు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునుగంటి మోహన్



**నర్సింహులపేట, శుభ తెలంగాణ :** సిపిఎం రైతుకు రుణమాఫీ చేస్తామని లక్ష రూపాయల వరకు ఉన్నటువంటి రైతుల రుణాలను ఏకకాలంలో మాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఆ రుణాలు ఈ జిల్లా లోపల లక్ష పదివేల మంది రైతులు ఉంటే బ్యాంకులో అప్పు తీసుకున్నటువంటి రైతుల కు 42 వేల మంది రైతులకు మాత్రమే లక్ష రూపాయల రుణం మాఫీ చేసి మిగతా డెబ్బై ఆరువేల మంది రైతులకు రుణాలు మాఫీ చేయకుండా మోసం చేసినటువంటి ఈ ప్రభుత్వం సన్నాసి నక్క రైతులు 2018 వరకు కటాఫ్ డేటా అని చెప్పి దాన్ని కూడా అమలు చేయనటువంటి ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గునిగంటి మోహన్ డిమాండ్ చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం చేస్తానన్నటువంటి బేషరతుగా లక్ష రూపాయలు ఉన్నటువంటి రైతులందరికీ రుణమాఫీ చేయాలి అట్టి డబ్బులను బ్యాంకర్స్ ప్రభుత్వం నుండి రికవరీ చేసుకోవాలి తప్ప రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా చూడాలి ఎందుకంటే ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీని అమలు చేస్తారని రైతులు రీ షెడ్యూల్ చేసుకోకుండా ఉన్నటువంటి వాళ్లకి తిరిగి వడ్డీ రూపేనా దాన్ని చక్ర వడ్డీ పేరు మీద అధిక వడ్డీ వేసి ఉన్న రుణాన్ని డబుల్ చేస్తున్నటువంటి బ్యాంక్ అధికారులకు ప్రభుత్వం గ్యారెంటీ హామీని ఇచ్చి రుణమాఫీ అయినట్టుగా రైతులకు తక్షణం నా అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వాల్సిందిగా సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది ఇప్పటికైనా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదు రైతులకు రుణమాఫీ చేయలేదు గృహలక్ష్మి కింద మంజూరు చేస్తున్నటువంటి ఇండ్లను ప్రాథమిక దశల్ని ఆఫ్ చేశారు అనేకం అంటే ఇప్పటివరకు డీఎస్సీ ఏసి 5వేల పోస్టులు నింపుతామన్నారు నిండు అసెంబ్లీలో 16 వేల పోస్టులు ఖాళీలను అని చెప్పారు ఇలాంటి ప్రభుత్వం మాయమాటలు చెప్పి ఓట్లు ఎంచుకోవడానికి తప్ప ప్రజల్ని ప్రజాభిప్రాయాన్ని గుర్తించడంలో ఈ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక ప్రభుత్వంగా భావించాలని కోరుతూ ఈ కార్యక్రమంలో ఎనగండ్ల స్వామి రెడ్డి సర్వం దేశ్పాక రవి ధర్మారపు వీరన్న శ్రీను వీరభద్రం యాదగిరి తదితరులు ఈ కార్యక్రమాలు పాల్గొన్నారు.

# 1.190 కిలోల ఎండు గంజాయి పట్టివేత..



**శుభ తెలంగాణ :** సీరోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పరిగుడెం వైపు పెట్రోలింగ్ చేస్తుండగా సక్రాంనాయక్ తండ క్రాస్ రోడ్డు వద్ద, సక్రాంనాయక్ తండా కు చెందిన లకావత్ వీరన్న, బానోత్ పంతులు కలిసి 1.190 కిలోల ఎండు గంజాయితో మహబూబాబాద్ లో విక్రయించుటకు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. ఇట్టి పట్టుబడిన గంజాయి విలువ 29,750/- రూపాయలు ఉంటుందని, నేరస్తుల వద్ద నుండి రెండు కవర్లలో ఉన్న ఎండు గంజాయిని సీజ్ చేయడం జరిగిందని సీరోలు ఎస్ఐ యం రమాదేవి తెలిపారు. కేసు నమోదు చేసి ఇద్దరు నిందితులను రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు.

# విక్రమ్ గౌడ్ స్వగ్రామంలో ఘనంగా సన్మానం చేసిన కుసంగి గ్రామస్తులు



**శుభ తెలంగాణ :** మెదక్ జిల్లా టేక్మాల్ మండలానికి చెందిన విక్రమ్ గౌడ్ తనకు రెండవసారిగా జోగిపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా అవకాశం కల్పించిన అందోల్ స్థానిక ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ కు రుణపడి ఉంటానని విక్రమ్ గౌడ్ అన్నారు పార్టీలో కష్టపడ్డ వారికి తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందని ఆయన కొనియాడారు నాకు ఆ స్వగ్రామమైనటువంటి కుసంగి గ్రామం నుండి నాకు అవకాశం ఎంతో సంతోషిస్తున్నానని అన్నారు మా గ్రామంలో ఉన్నటువంటి పెద్దల సలహాలతో మా అనుచరుల సందేశాలతో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పెద్దలు రామకృష్ణారెడ్డి మాజీ సర్పంచ్ మొగల్ రెడ్డి మాజీ ఎంపిటిసి మల్లయ్య పెద్దలు డాకురు లక్ష్మయ్య తలారి ఎడవయ్య సత్యనారాయణ గౌడ్ వీరందరి సలహాలు తప్పనిసరిగా తీసుకుంటానని విక్రమ్ గౌడ్ అన్నారు గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని అన్నారు అనంతరం రెండవసారి జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా కుసంగి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో విక్రమ్ గౌడ్ కు ఘనంగా సన్మానం చేశారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొగల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ డాకూరి లక్ష్మయ్య సత్యనారాయణ కుంట సంగయ్య కుంట రవి లింగమయ్య పెంటేష్ సురేష్ హరికిషన్ మహేష్ యాదగిరి రవి బిక్షపతి మరియు తదితరులు పాల్గొన్నారు

# వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

- కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో చేరిన కార్యకర్తలు




**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన పలువురు వివిధ పార్టీల (సిపిఎం, బీఆర్ఎస్) పార్టీల నుండి కార్యకర్తలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. పార్టీలోకి చేరిన అందరికీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సాదరంగా ఆహ్వానించి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. దిన దినంగా అభివృద్ధి చెందుతున్న కాంగ్రెస్ పార్టీ చెందుతున్న అభివృద్ధిని చూసి గ్రామానికి చెందిన పలువురు కార్యకర్తలు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారు వేముల వంశీ, వడ్లకొండ నాగరాజు, బొడ్డు అనిల్, వేముల విష్ణు, మరబోయిన ప్రశాంత్, మారబోయిన భాను, బొడ్డు జహంగీర్, బొడ్డు సత్తయ్య,వడ్లకొండ మహేష్, రాచమల్ల భాస్కర్ వేముల శివకుమార్, వడ్డేమాన్ కమలాకర్ వడ్డేమాను శ్రీకాంత్ సంఘపాక రంజిత్ కుమార్, వేముల లక్ష్మణ్, వేముల శివమణి, నూతన గంటి మున్న రాచమల్ల కార్తీక్ పలువురు పార్టీలోకి చేరడం జరిగింది.

# రామచంద్రపురం గ్రామ శాఖ అధ్యక్షులు మోహన్ రావును కొనసాగించాలి



**శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం:... మండలంలో రామచంద్రపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దూదిమెట్ల మోహన్ రావుని కొనసాగించాలని ఎంపిటిసి మండల ప్రచార కార్యదర్శి మోహన్ జీ, మరియు జిల్లా వైస్ చైర్మన్ రాము నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 ఎంపీటీసీ ఎన్నికల నాటి నుండి నేటి వరకు మోహన్ రావు రామచంద్రపురం గ్రామపంచాయతీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని అతనినె గ్రామ శాఖ అధ్యక్షుడుగా కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మండల ప్రచార కార్యదర్శి మోహన్ జీ బానోత్ బానోత్ జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ బానోత్ రాము నాయక్,మహిళా మండల అధ్యక్షురాలు తమీర. నిర్మలారెడ్డి,జగత్రావుపేట సర్పంచ్ కారం భాస్కర్ తమ్మిశెట్టి రాందాస్, ఇస్లాపురం సర్పంచ్ యాప రామకృష్ణ,బానోత్ సుధాకర్,కృష్ణ,రామకోటి,గ్రామ రామచంద్రపురం మాజీ ఎంపిటిసి జన్నారపు. భాస్కరరావు,ఉపాధ్యక్షుడు చింత లక్ష్మీనారాయణ,నదునూరి లింగయ్య,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమం రెండు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ:మంత్రి సురేష్



**శుభ తెలంగాణ :** ప్రజలకు అభివృద్ధి, సం క్షేమ ఫలాలను అందిస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అందరం మద్దతుగా నిలవాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. మండలంలోని కర్రొల గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మంచి పాలన అందిస్తున్నందున మనమంతా సీఎం జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా నిలిచి రానున్న ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీలే పెత్తనం చెలాయించాయని, కానీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం లో పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇంటికే వస్తున్నాయన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమానికి పెద్దపీట వేశారని,అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలు కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి, పేద బడుగు, బలహీన వార్గల కోసం సంక్షేమ ఫలాలను అందించేందుకు వలంటీర్ల వ్యవస్థను తెచ్చారని కొనియాడారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవలం దించాలని అన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా పథకాలను అందిస్తున్నందున అర్హులంతా సద్వినియోగం చేసుకొని అభి వృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఒంగోలు మూర్తి రెడ్డి, మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణా రెడ్డి, జెడ్పీటీసీ ఏరువ చలమా రెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, డీఎల్డీఓ సాయికు మార్, తహసీల్దార్ కృష్ణారెడ్డి,ఎంపిడిఓ రాజ్ కుమార్ నాయక్,హౌసింగ్ ఏఈ శ్రావ్య,విద్యుత్ ఏఈ రమేష్,పంచాయతీ రాజ్ ఏఈ రవీంద్ర రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రతాప్ రెడ్డి,ఏపీఓ సాంబ శివయ్య,ఏపీఎం శ్రీనివాసులు, ఏవో బుజ్జీ బాయ్,సర్పంచ్ లుదియ నాగరాజు,వైసీపీ నాయకులు చిమట వెంగయ్య, చిమట వెంకట రామయ్య,సర్పంచ్ లు రమేష్,రమణ రెడ్డి, ఆదం,చిన్నోడు, వైసీపీ నాయకులు దుగ్గెంపుడి కొండా రెడ్డి,వల్లెల ఈశ్వర్ రెడ్డి,నరాల రామచంద్ర యాదవ్, చిమట వెంగయ్య,కంచర్ల సుబ్బయ్య,ఆదినారాయణ యాదవ్,,సోషల్ మీడియా కన్వీనర్లు ఒద్దుల లక్ష్మి రెడ్డి,శౌంతి నాగార్జున రెడ్డి, ములా సత్యనారాయణ రెడ్డి,బొట్టు కోటి రెడ్డి,మేకల కాశయ్య,కంచర్ల కేశయ్య,రాజయ్య,వాలంటీర్లు పాల్గొన్నారు.

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
గురువారం | మేడ్చల్
12 అక్టోబర్ 2023
www.subhatelangana.in



# కిశోర బాలికల ఆరోగ్యమే ధ్యేయం

# జగనన్న ఆశయాలు ఎంతో గొప్పవి

**చిలకలూరిపేట శుభ తెలంగాణ :**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని
కిశోర బాలికలకు మంచి ఆరోగ్యం అందించడం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని మంత్రి విడదల రజిని తెలిపారు. ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థ కింబెర్లీ- క్లార్క్ సంస్థ ఏపీ ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు చేయూతగా కిశోర బాలికలకు ఉచితంగా శానిటరీ నాప్‌కిన్ల పంపిణీ నిర్ణయం తీసుకుంది. వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక చొరవ నేపథ్యంలో ఆ సంస్థ నాప్‌కిన్ల పంపిణీకి ముందుకు వచ్చింది. ఏకంగా 2.3లక్షల నాప్‌కిన్లు, 300 కేసుల వరకు డైపర్లను ఆ సంస్థ వైద్య ఆరోగ్యశాఖకు అందజేసింది. వీటి విలువ రూ.25 లక్షలకు పైగా ఉంటుంది. విడతల వారీగా మరికొన్ని అందించేందుకు కూడా ఆ కంపెనీ అంగీకరించింది. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని గారు మాట్లాడుతూ కిశోర బాలికలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వేచ్ఛ కార్యక్రమం ద్వారా తమ ప్రభుత్వం ప్రతి నెలా 12 లక్షల శానిటరీ నాప్‌కిన్లను ఉచితంగా



అందజేస్తోందని, ఈ కార్యక్రమానికి కింబెర్లీ - క్లార్క్ సంస్థ కూడా చేయూతను అందించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా నా మట్టి- నాదేశం కార్యక్రమం



**యర్రగొండపాలెం ఇంఛార్జి శుభ తెలంగాణ :**రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎంపీడీవో రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నా మట్టి నా దేశం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ నుండి సేకరించిన మట్టి బియ్యం కలశములన్ని కలిపి ఒక పెద్ద కలిశంలో ఏర్పాటుచేసి డప్పులతో కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ఊరేగింపుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జన్మనిచ్చిన నేల తల్లిని స్వచ్ఛంగా జీవించేందుకు అవకాశం కల్పించిన దేశాన్ని గౌరవించుకునేలా చేపట్టిన నా మట్టి నాదేశం కార్యక్రమం ఎంతో మహోన్నతమైందని,ఎందరో మహనీయుల త్యాగం ఫలితంగా స్వాతంత్ర్య భారతావని ఏర్పడిందని, ఆ త్యాగమూర్తులను గ్రామ,మండల స్థాయిల నుంచి స్మరించుకోవడమే ప్రధాన ఉద్దేశం అన్నారు.మండలం నుండి సేకరించినటువంటి మట్టి కలశాలను జిల్లా కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు.తాహాశీల్దార్ వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ మన రాజధాని అయిన ఢిల్లీలో కొత్తగా నిర్మించిన పార్లమెంట్ ఆవరణలో గల విద్యావనంలో సేకరించిన మట్టిని వేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధకారులు శ్రీనివాసులు,సుబ్రహ్మణ్యం ఏపీఓ సాంబశివయ్య, సర్పంచులు జి.రమేష్, కే.సుబ్బయ్య,వై.చిన్నోడు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పదిలంగా ఆరోగ్య వివరాలు

# హెల్త్ రికార్డులన్నీ కంప్యూటర్లో నిక్షిప్తం చేస్తున్నాం

**జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో పేదలకు ఎంతో మేలు**

**జగనన్న సురక్ష విజయవంతం అవుతుండటంతో అర్థం లేని విమర్శలు**

**ప్రతి మంచి కార్యక్రమంపై టీడీపీ బురదజల్లుతూనే ఉంటుంది**

**పేదలకు మెరుగైన వైద్యం అందించడమే మా ధ్యేయం**

**శిబిరాల ద్వారా మరింత సులువుగా, వేగంగా ప్రభుత్వ వైద్యం**

**సొంత ఊళ్లలోనే ఉచితంగా బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు**

**మెరుగైన వైద్యం అవరమైన వారికి రోగం నయం అయ్యేవరకు పూర్తి ఫాలో అప్**



**చిలకలూరిపేట శుభ తెలంగాణ :**మన రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలను కంప్యూటర్లలో నిక్షిప్తం చేస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా వైద్యం పొందుతున్న అందరి ఆరోగ్య వివరాలను డిజిటలైజ్ చేస్తున్నామని చెప్పారు. ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా గత నెల 30వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. చిలకలూరిపేట రూరల్ మండలం లింగంగుంట్లలో బుధవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. మంత్రి విడదల రజిని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వల్ల పేదలకు ఎంతో మేలు చేకూరుతున్నదని పేర్కొన్నారు. ఏకంగా రూ.1.6 కోట్ల కుటుంబాలకు సురక్ష కార్యక్రమం ద్వారా వైద్య సేవలు అందించగలుగుతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికి వారి సొంత ఊళ్లోనే ఉచితంగా బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు చేపడుతున్నామన్నారు. అడిగిన వారికి రక్త పరీక్షలు కూడా చేస్తున్నామని చెప్పారు. క్యాంపులకు హాజరైన వారిలో ఎవరికైనా మెరుగైన వైద్యం అవసరమైతే అలాంటివారిని పెద్ద ఆస్పత్రులకు వైద్యం కోసం సిఫారుసు చేస్తున్నామని తెలిపారు. ఆస్పత్రుల్లో వైద్యానికి వచ్చిన వారికి రోగం నయం అయ్యేంత వరకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఫాలో అప్ చేస్తుందని చెప్పారు. ప్రతి విలేజ్ హెల్త్ క్లినిక్ లోని సిబ్బంది వారి పరిధిలోని ప్రతి ఒక్కరి ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తారని తెలిపారు.

**టీడీపీకి బురదజల్లడమే పని**

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి దేశ్యాప్తంగా ప్రశంసలు దక్కుతున్నాయని మంత్రి తెలిపారు. ఈ గొప్ప కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుండటాన్ని జీర్ణించుకోలేని ప్రతిపక్ష పార్టీలు అర్థం పర్థం లేని విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. తెలుగుదేశంపార్టీకి ప్రతి అంశంలోనూ బురదజల్లడమే పని అని మండిపడ్డారు. ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలకు ప్రజల నుంచి పూర్తి మద్దతు ఉందని తెలిపారు. మరోసారి జగనన్నకే పట్టం కట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# షాక్ కొడుతున్న కరెంట్ బిల్లు:శ్రీనివాస్

**యర్రగొండపాలెం ఇంఛార్జి శుభ తెలంగాణ :**యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయం ముందు, సీపీఐ ఆధ్వర్యంలో జరిగే ప్రజా బ్యాలెట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో కరెంట్ బిల్లులతో జనానికి షాక్ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల కళ్ళు కప్పి దొడ్డి దారిన సర్దుబాటు చార్జీల భారం మోపారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సామాన్యులను దోచి కార్పొరేట్ల జోబులు నింపుతున్నారన్నారు. సర్దుబాటు చార్జీల విధానము రద్దు చేయాలన్నారు. ట్రూఅప్ సర్దుబాటు చార్జీలు వసూలు నిలిపి వేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజలకు షాక్ ఇస్తున్నాయన్నారు. ప్రజల కళ్ళు కప్పి గత పది సంవత్సరాలు నుంచి వాడుకున్న కరెంటుకు బిల్లులు కట్టిన మళ్లీ సర్దుబాటు చార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా 6వేల కోట్లు రూపాయలు భారం వేశారని ఆయన మండిపడ్డారు. గత నాలుగేళ్లలో 25వేల కోట్ల రూపాయలు ప్రజల నెత్తిన భారం మోపారన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, పాల్గొన్నారు.

# మైనర్ బాలిక అదృశ్యమైన ఘటనపై కేసు




**చిలకలూరిపేట శుభ తెలంగాణ :**నాదెండ్ల:మైనర్ బాలిక అదృశ్యమైన ఘటనపై పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. నాదెండ్ల ఎస్సీ కాలనీలో నివాసం ఉండే తండ్రి తన 16 ఏళ్ల కుమార్తె రెండు రోజులుగా కనిపించటం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. 2 రోజుల క్రిందట కాలనీలోని తమ బంధువుల ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిందన్నారు. తిరిగి ఇంటికి రాకపోయేసరికి బంధువుల ఇళ్ళలో వెతికినా ఆచూకీ లభించకపోవటంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా మంగళవారం కేసు నమోదు చేశారు.

# ఉద్యోగులకు జీతాల్లేవు.. పేదలకు రేషన్ లేదు.. కాంట్రాక్టర్లకు బిల్లుల్లేవు: ప్రత్తిపాటి

- జగన్‌కు స్వప్రయోజనాలు తప్ప రైతుల ఆవేదన పట్టడం లేదు: ప్రత్తిపాటి



**చిలకలూరిపేట శుభ తెలంగాణ :**రాష్ట్రంలో ఉద్యోగులకు జీతాలు, పేద ప్రజలకు రేషన్, గుత్తేదారులకు బిల్లుల్లేవని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఇంతకంటే సిగ్గుమాలిన పరిస్థితులు ఏమైనా ఉంటాయా? చేసింది చాలదన్నట్లు ఇప్పుడు మళ్లీ బస్సు యాత్రలతో ప్రజల ముందుకు వెళ్తారంట అని మండిపడ్డారు. వెళ్తే అప్పుడైనా కనీసం రాష్ట్రంలో ప్రజలు పడుతున్న బాధలు మీ కళ్లకు కనిపిస్తాయేమో. అయినా అక్కడ ప్రజలు అడిగే ప్రశ్నలు వైకాపా ప్రతినిధులు, మంత్రులు ఏమని సమాధానం చెబుతారు? మాట్లాడితే మేనిఫెస్టోలో 99 శాతం అమలు చేశామని చెబుతుంటారు కదా... ఇప్పుడు ప్రజల ముందుకు వెళ్లి చెప్పండి. ఇచ్చిన హామీలెన్ని? చేసిన అమలెంతో. ఆ తర్వాత ప్రజలే నిర్ణయించుకుంటారు మిమ్మల్ని ఏ చెప్పుతో కొట్టాలో. ఏం చెప్పి సాగనంపాలో? అని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. పండగపూట రేషన్ కార్డులకు కనీసం కిలో కందిపప్పు ఇవ్వలేని దుస్థితికి చేరింది ఈ దిక్కు మాలిన ప్రభుత్వం అన్నారు. రేషన్ వ్యవస్థలో మార్పులు తీసుకుని వస్తున్నామని చెప్పి ఆ వ్యవస్థనే అస్తవ్యస్తం చేశారని ఆక్షేపించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో కార్డుపై 2 కిలోల కందిపప్పు ఇస్తే జగన్ సరార్కులో అన్నింటికీ కోతలు పెడుతూ వచ్చారన్నారు. పేదల ఆకలి తీర్చడానికి రాయితీలకి ఇవ్వడానికి లేనిది వందల కోట్లు అడ్డగోలు ప్రచారాలకెలా వస్తున్నాయో జగన్ సమాధానం చెప్పాలన్నారు ప్రత్తిపాటి. బుధవారం చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో పలు అంశాలపై ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల పరిస్థితి చూస్తుంటే కడుపు తరుక్కుపోతోందని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. ఏ నెల్లో సకాలంలో జీతాలు ఇచ్చిన పాపన పోవడంలేదు. కొందరికి నెలల తరబడి బకాయిలు పెడుతుంటే వారు బతికేదెలా? ప్రభుత్వం ఖజనాలో డబ్బులు లేకుంటే కనీసం జగన్ ప్రజల నుంచి దోచుకుంటున్న సొమ్ముల నుంచైనా ఈ కష్టాలు తీర్చితే మేలు అన్నారు. మద్యం, మైనింగ్, ఇసుక దందాల్లో దోచుకుంటున్న వేల కోట్లలో ఒక శాతం ఇచ్చినా ఈ కష్టాలు తీరిపోతాయని వ్యాఖ్యానించారు. సీఎం జగన్‌కు స్వప్రయోజనాలు తప్ప రైతుల ఆవేదన కూడా పట్టడం లేదన్నారు. రాష్ట్రంలో సాగును చంపేసి.. రైతన్నను ముంచేశారని ఆక్షేపించారు. తెలంగాణలో సాగర్ ఎడమ కాల్వ ద్వారా రైతులకు సాగునీరు విడుదల చేసినా.. రాష్ట్రంలో సాగర్ కుడి కాల్వ కింద ఈ సీజన్‌కు నీటి విడుదలపై ఆశలు పెట్టుకోవద్దని చెప్పడం చేతగానితనానికి నిదర్శనం అన్నారు. ఈ ఏడాది కృష్ణా డెల్టాలో కటకట ఉంటుందని తెలిసీ రైతులను ఆదుకునే ప్రయత్నం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగర్‌లో ఆశించిన మేర నీళ్లు లేక పోతే తెలంగాణ నీరు ఎలా ఇస్తుందని.. మనవైపు పొలాలు ఎండబెట్టడానికి కారణమేంటని ప్రశ్నించారు. కృష్ణా జలాల పరిరక్షణలో ఇకనైనా జగన్ సర్కారు, సాగునీటి పారుదల శాఖ మంత్రి అంబటి మొద్దు నిద్ర వీడాలని సూచించారు.

# టేక్మాల్ నూతన తాసిల్దారుగా కృష్ణ




**శుభ తెలంగాణ :** మెదక్ జిల్లా టేక్మాల్ మండలం నూతన తాసిల్దార్ గా జి కృష్ణ మంగళవారం నాడు బాధ్యతలు స్వీకరించారు ఈయన రెండు నెలలుగా ప్రైవేట్ మండలం తాసిల్దారుగా విధులు నిర్వహించి బదిలీపై టేక్మాల్ మండలానికి వచ్చారు టెక్ మాల్ లో ఉన్న ఎమ్మార్వో మల్లయ్య రేగుడ్ మండలం కు బదిలీ అయ్యారు నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ కృష్ణ కు కార్యాలయం సిబ్బంది ఘన స్వాగతం పలికారు రైతులందరికీ సిబ్బంది సహకరించాలని ఎమ్మార్వో కృష్ణ అన్నారు సిబ్బందికి మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com